దుబ్బాక పట్టణాభివృద్ధిపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, జూన్ 10 : దుబ్బాక పట్టణంలో పారిశుధ్య పనులు మెరుగుపర్చి, స్వచ్ఛ దుబ్బాకగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సూచించారు. సోమవారం దుబ్బాకలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేశ్, చైర్‌పర్సన్ గన్నె వని తాభూంరెడ్డి, కౌన్సిలర్‌లతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దుబ్బాక పట్టణంలో అభివృద్ధికి సంబంధించిన పలు పనులతో పాటు ప్రజలకు తాగునీరు, మౌలిక వసతులు, స్వచ్ఛత తదితర కార్యక్రమాలపై ఆయన చర్చించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో పారిశుధ్య పనులు మెరుగుపరిచి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఎంపీపీ పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ..



మిరుదొడ్డి : బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, జూన్ 10 : బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌కు చెందిన కాస కల్యాణ్ బీఆర్ఎస్‌లో కీలక కార్యకర్తగా పార్టీకి సేవలు అందిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కల్యాణ్ బీఆర్ఎస్‌లో సభ్యత్వం ఉండడంతో రూ.2 లక్షలు మంజూరు చేసింది. చెక్కును సోమవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లాల తస్యనారాయణ, నంట బాపురెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సల్లూరి మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు కాస కిష్టయ్య, కాస నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

లక్ష రుద్రాక్ష పూజను నిర్వహిస్తున్న అర్చకులు

సిద్దిపేట టౌన్, జూన్ 10 : సిద్దిపేట ఉమాపార్థివ లింగేశ్వర స్వామి ఆలయం 45వ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం దేవాలయంలో మహాన్యాస రుద్రాభిషేకం, హో మాలు, లక్ష రుద్రాక్ష పూజలు నిర్వహించారు. స్వామివారి ఎదుర్కోల కార్యక్రమం, భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో అలయ వ్యవస్థాపకులు, అర్చకులు, కార్యనిర్వహణాధికారి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు

చిన్నకోడూరు, జూన్ 10 : అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లతోపాటు జేసీబీని సిద్దిపేట టాస్క్ ఫోర్స్, చిన్నకోడూరు పోలీసులు పట్టుకున్న సంఘటన చిన్నకోడూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లెలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి మొరం, మట్టి అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు రైడ్ చేసి జేసీబీ, ఆరు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్, మొరం, మట్టి అక్రమ రవాణా, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినట్లైతే చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమస్యలు పరిష్కరించాలి

ముంపు గ్రామాల్లోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ గ్రామాల ప్రజలు మంత్రి దామోదర రాజనర్సింహకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. -గజ్వేల్, జూన్ 10

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ఆకులతో తయారు చేసిన విస్తారాకులను చూపుతున్న కూలీలు

చేర్యాల, జూన్ 10 : మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు పర్యావరణ పరిరక్షణకు నడుంభిగించారు. సోమవారం ఉపాధి పనులు చేసే చోట మధ్యాహ్న భోజన సమయంలో ప్లాస్టిక్ విస్తారాకులకు బదులుగా మొదుగా చెట్ల ఆకులు తీసుకువచ్చి వాటితో తయారు చేసిన విస్తారుల్లో భోజనాలు చేసి ఇతర ప్రాంతాల కూలీలకు ఆదర్శంగా నిలిచారు. కాగా ఇక రోజు వారీగా తమ ఇండ్లలో సైతం ప్లాస్టిక్‌ను ఉపయోగించడం తగ్గిస్తామని తెలిపారు.

విద్యుత్ అధికారులు సహకరించాలి

ట్రాన్స్‌కో ఏఈ తస్రీబ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

చేర్యాల, జూన్ 10 : మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించారని వాటిని అనుకుని, మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలిగించేందుకు విద్యుత్ అధికారులు తమకు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్‌రెడ్డి కోరారు. సోమవారం వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్‌తో కలిసి పట్టణంలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ తస్రీబ్‌కు స్తంభాల తొలిగించేందుకు సహకరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. విద్యుత్ స్తంభాలు తొలిగించే సమయంలో మంగళవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రతి రోజు టౌన్‌లో ఉదయం 8 నుంచి ఒకటి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

శిశుమరణాలు ఉండొద్దు

సమీక్షలో కలెక్టర్ మను చౌదరి

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, జూన్ 10 : జిల్లాలో శిశుమరణాలు సంభవించకుండా అంకితభావంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ మను చౌదరి, వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో శిశు మరణాలు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంభవించిన పిల్లల మరణాల కారణాలను ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయరాణి వివరించారు. జిల్లా దవాఖానలోని పీడియాట్రీషియన్స్, గైనకాలజిస్ట్, చిన్న (పిల్లల వైద్యుల) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో పూర్తి వివరాలను తెలుసుకొని కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచి వైద్య సౌకర్యాలు ఉన్న ఈ జిల్లాలో జనవరి 2024 నుంచి 2024 మార్చి వరకు 3 నెలల్లో సుమారు 33 మంది శిశు మరణాలు సంభవించడంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇక నుంచి జిల్లాలో శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.

ఆరోగ్య కేంద్రంలో గర్భిణీల నమోదు సమయం లో పోషకాహారం , బిడ్డ పెరుగుదల, ఐఎఫ్ఏ టాబ్లెట్లు వేసుకోవడం, ప్రతినెల పరీక్షలు నిర్వహించు కునేందుకు క్షేత్రస్థాయిలో ఆరో గ్య సిబ్బంది ఆరోగ్య, ఆశాకార్యకర్తలు గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య అధికారులు ఆరోగ్య సిబ్బంది తల్లుల ఇండ్లకు వెళ్లి వారి యొక్క ఆరోగ్య క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. తద్వా రా శిశు మరణాలను పూర్తిగా తగ్గించవచ్చని తెలిపారు. సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ పీవోసీహెచ్ఐ డాక్టర్ విజయ రాణి, జిల్లా దవాఖాన పిల్లల వైద్యులు డాక్టర్ వేణు, గైనకాలజిస్టు డాక్టర్ అంజలి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వీవీ రావు, డాక్టర్ రజిని, తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న ఆరపల్లి హెచ్ఎం, తదితరులు

చందాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

తొగుట జూన్ 10 : బడీడు పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. సోమవారం మండల పరిధిలోని చందాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి బడి బాటలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సిద్ధేశ్వర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా విద్యార్థులకు మెరుగైన విద్యను బోధిస్తున్నారని తెలిపారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్‌టౌన్, జూన్ 10 : మా బడిలో సకల సదుపాయాలు ఉన్నాయని మీ పిల్లలను మా బడికి పంపించడండంటూ ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. బడబాటలో భాగంగా సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఆయా వార్డుల్లోని పిల్లల ఇండ్లకు వెళ్లి సర్కారు బడికి రావాలంటూ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆరపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తిరుపతయ్య, ఆర్పీ జోత్స్న, ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సువర్ణలీల, రజిత, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

పాఠశాలలకు చేరిన పాఠ్యపుస్తకాలు

వర్గల్, జూన్ 10 : వర్గల్ మండలవ్యాప్తంగా ఉన్న 43 ప్రభుత్వ పాఠశాలలకు 26 వేల 725 పాఠ్యపుస్తకాలు వచ్చినట్లు మండల విద్యాధికారి సునీత తెలిపారు. ఈ మేరకు 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్నిపాఠశాలలకు వేసవి సెలవులు అనంతరం బడులు తెరుచుకునేలోపు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయిన్నట్లు ఆమె తెలిపారు. కాగా సోమవారం చౌదర్‌పల్లి ప్రభుత్వం పాఠశాలలో పుస్తకాల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్రనాయకులు జె.శ్రీనివాస్, ఎంఐఎస్ ఇన్‌చార్జ్ నవీన్ కుమార్, సీసీవో కరుణాకర్, సీఆర్‌పీలు దుండిగల్ యాదగిరి, జనార్దన్, కుమార్, భూపాల్‌గౌడ్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వర్గల్ : చౌదర్‌పల్లిలో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న పాఠశాల సిబ్బంది

రసాభాసగా సర్వసభ్య సమావేశం

సిద్దిపేట పట్టణంలో చెట్లను నరికివేతపై విద్యుత్ శాఖ అధికారులపై మండిపడ్డ పాలకవర్గ సభ్యులు

సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ మంజుల రాజనర్సు

సిద్దిపేట, జూన్ 10 : మున్సిపల్ అధికారులు తమ తీరు మార్చుకోవాలని ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు అధికారులను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు పట్టణంలో హరితహారం చెట్లను విద్యుత్ అధికారులు ఇస్టానుసారం కొట్టివేయడంపై పాలకవర్గ సభ్యులు మండిపడ్డారు. సిద్దిపేట పట్టణంలో మాజీ సీఎం కేసీఆర్ ఉన్నప్పటి నుంచి హరితహారం కార్యక్రమం జరుగుతుందని, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు హయంలో పట్టణం పచ్చని తోరణంగా మారిందని అలాంటి చెట్లను నరికి వేయడం పట్ల సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. పట్టణంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమ పని తీరును మార్చుకోవాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులపై అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు. పాలకవర్గ సభ్యులు ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని అధికారుల పనితీరుపై కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. కొందరు మున్సిపల్ అధికారులు కిందిస్థాయి సిబ్బందిపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

హుస్నాబాద్‌రూరల్, జూన్ 10 : మండలంలోని పందిల్లలో ఆదివారం సాయంత్రం విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పందిల్ల శివారులో దాబా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న మద్దూరు మండలం కొండాపూర్‌కు చెందిన ధరావత్ ఉమేశ్ (38) తన హోటల్ వెనుక స్థలంలో ఓ కుంటను తవ్వి చేపలు పెంచుతూ ఉపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో చేపల చెరువులో విద్యుత్ మోటర్ పనిచేయకపోవడంతో రిపేర్ చేసేందుకు వెళ్లి పట్టుకోగా, అకస్మాత్తుగా విద్యుత్‌షాక్ రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



తండ్రి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమార్తె

చేర్యాల, జూన్ 10 : కల్లుగీత కార్మిక సంఘం సోషల్ మీడియా రాష్ట్ర కో-కన్వీనర్, సిద్దిపేట జిల్లా కన్వీనర్, మండలంలో ముస్త్యాల గ్రామానికి చెందిన మేరిండ్ల శ్రీనివాస్ (43) బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తె ఉన్నారు. కుమారులు లేక పోవడంతో తండ్రికి కూతురు అంత్యక్రియలు నిర్వహించింది. మేరిండ్ల శ్రీనివాస్ మృతి పట్ల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కోహెడ కొమరయ్య, బండకింది అరుణ్‌కుమార్, జనగామజిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వెంకటనర్సయ్య, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు అందె అశోక్, ఈరి భూమయ్య తదితరులు శ్రీనివాస్ మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు.

అవినీతిని ప్రశ్నించినందుకే ఆరోపణలు

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

సిద్దిపేట, జూన్ 10 : సిద్దిపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో జరిగిన అవినీతిపై చర్చి జరిపితే కమిషనర్‌ను అవమానించారని ఆయా పార్టీల కౌన్సిలర్లు మాట్లాడడం అవాస్తవమని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, నాయకం లక్ష్మణ్, అనగోని వినోద్ గౌడ్, మల్లికార్జున్ అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో వారు విలేకరులతో మాట్లాడా రు. మూడు నెలలుగా ఎన్నికల కోడ్ ఉండడంతో సర్వసభ్య సమావేశం జరగలేదన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిన సిద్దిపేట మున్సిపాలిటీపై కొంతమంది బురదజల్లే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కౌన్సిలర్లు గుడ్ల యోగేశ్వర్, సాయిశ్వర్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్, బీఆర్ఎస్ నేత తిరుమల్ రెడ్డి ఉన్నారు.

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

మద్దూరు(ధూళిమిట్ట), జూన్10 : మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం గణపతి పూజ, అభిషేకాలు, అర్చనలు, హోమం, పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెండింగ్ రుణాలు మంజూరు చేయాలి

సిద్దిపేట, జూన్ 10 : సిద్దిపేట కలెక్టరేట్‌లో 2024 మార్చి త్రైమాసికానికి సంబంధించి డీసీసీ సమావేశం లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌బీఐ నాబార్డ్ లీడ్ బ్యాంకు, ఇతర శాఖలకు చెందిన ప్రముఖులు 2024-25 సంవత్సరానికి 7218 కోట్ల రూపాయల జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను ప్రారంభించారు. ఆర్‌బీఐ ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ ప్లాన్, ఆర్థిక అక్షరాస్యత అమలులో ప్రణాళికను చర్చించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్య రంగాన్ని రూ.5581 కోట్ల లక్ష్యానికి 4268 కోట్లు రుణాలు మంజూ రు చేసింది. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్, పీఎం విశ్వకర్మ, ఎస్టీ కార్పొరేషన్లు, హార్టికల్చర్, వ్యవసాయం, డీఆర్డీఏ మెప్మా రుణాల పెండింగ్, దాని సాధనపై చర్చించారు. శాఖలు, బ్యాంకులను సమన్వయం చేసి పెండింగ్ లో ఉన్న వివిధ రుణాలను 15 రోజుల్లోగా మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఎస్ఈటీఐ నాబార్డు మత్స్యకార మహిళల శిక్షణ, ఇతర మహిళా ఆధారిత స్వయం ఉపాధి పనుల కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్ హెచ్ వికాస్ , ఆర్.ఎం. మాధవి, బాలనాగు, నా బార్డ్ డీడీఎం, ఆర్‌బీఐ ఎల్‌డీవో తాన్య సమావేశంలో పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు జారీ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

మిరుదొడ్డి, జూన్ 10 : విద్యార్థులకు కులము, ఆదాయం, ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సోమవవారం మిరుదొడ్డి తహసీల్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల పాటు తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైఅధికారులు స్పందించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

బెజ్జంకి, జూన్ 10 : ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా నాయకుడు జేరిపోతుల మధు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్, నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

మర్కుక్, జూన్ 10 : క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలని మర్కుక్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాల్‌రాజ్ అన్నారు. సోమవారం ఎర్రవల్లిలో ఉమ్మడి జగదేవ్‌పూర్ మండల స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం గ్రామీణ క్రీడానైపుణ్యానికి ఎంతగానో దోహదం చేసిందన్నారు. ఈసందర్భంగా క్రీడాకారులకు జెర్సీని అందజేశారు. ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

సిద్దిపేట టౌన్, జూన్ 10 : వాసవీ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సిద్దిపేట నిరాశ్రయులు ఆశ్రమంలో సోమవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధి పుల్లూరు శివకుమార్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన పుల్లూరి శ్రీనివాస్ సహకారంతో నిరాశ్రయుల వృద్ధాశ్రమంలో అన్నదానం చేశామన్నారు. సిద్దిపేట వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శశాంక్, యూత్ క్లబ్ అధ్యక్షుడు హరికిరణ్, దుర్గయ్య, భవ్యశ్రీ, బుక్కశివ, సంతోశ్, మణి పవన్ తదితరులు ఉన్నారు.

విత్తనాల షాపుల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

చేర్యాల, జూన్ 10 : పట్టణంలోని విత్తనాల విక్రయ షాపులపై సోమవారం జిల్లా టాస్క్‌ఫోర్స్, వ్యవసాయశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రాధిక మాట్లాడుతూ షాపుల్లో నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి ఆఫ్రోజ్, కానిస్టేబుల్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

మిరుదొడ్డి, జూన్ 10 : ఈ నెల 10వ తేదీ సోమవారం మిరుదొడ్డి మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11: 30 గటంల సమయంలో జరుగాల్సి ఉంది. ఎంపీపీ గజ్జల సాయిలు, ఆయా శాఖల అధికారులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఎంపీటీసీలు మాత్రం ఎవరూ సర్వసభ్య సమావేశానికి హాజరు కాక పోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో గణేశ్ రెడ్డి ప్రకటించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గజ్వేల్, జూన్ 10: విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలిగించే క్రమంలో మంగళవారం గజ్వేల్ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మారుతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తూప్రాన్ రోడ్డు, తిరుమల థియేటర్ ఏరియా, సంగాపూర్ రోడ్డులో ఉదయం 6 నుంచి 8.45 గంటల వరకు చేగుంట రోడ్డు, సంగుపల్లి, తూప్రాన్ రోడ్డులో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

జిల్లా విద్యా శాఖాధికారి మరియు ఎక్స్ అఫిషియో ప్రాజెక్ట్ అధికారి సమగ్ర శిక్షా, సిద్దిపేట జిల్లా

నం. 1524/B3/2024-25 | పత్రికా ప్రకటన | తేది: 10-06-2024

2024-25 విద్యా సంపత్సరమునకు గాను సిద్దిపేట జిల్లాలో గల (23) కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయములు (01) అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు (12) మోడల్ స్కూల్స్ గర్ల్స్ హాస్టల్స్‌కు నిత్యావసర సరుకులు, పండ్లు, కూరగాయలు, చికెన్ మరియు మటన్ సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరనైనది. ఆసక్తి గలవారు నిత్యావసర సరుకుల (కిరాణా సామాన్లు) కోసం మరియు గుడ్ల కోసం రూ. 2000/-, పండ్లు, కూరగాయలు, చికెన్, మాంసం (మటన్)కోసం రూ.1000/-, SPD Telangana, SSA Hyderabad (EMD) పేరున తీసి డి.డి. టెండర్ షెడ్యూల్ తేది: 11-06-2024 నుండి 14-06-2024 సాయంత్రం 4.00 గంటల వరకు కార్యాలయము పని దినములలో పొందవచ్చును. వేరువేరు ఐటమ్స్ సరఫరా చేయుటకు వేర్వేరు టెండర్లు వేయవలెను. పూర్తి చేసిన సీల్డ్ టెండర్ ఫారములు తేది: 19-06-2024 సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయములో ఉన్న సీల్డ్ టెండరు బాక్స్‌లో వేయగలరు. అట్టి సీల్డ్ టెండర్లను తేది: 20-06-2024 ఉదయం 11.00 గంటలకు అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా పర్చేస్ కమిటీ చైర్ పర్సన్ సిద్దిపేట గారి సమక్షంలో తెరువబడును.

సం/- జిల్లా విద్యాశాఖాధికారి ఎక్స్ అఫిషియో
జిల్లా ప్రాజెక్ట్ అధికారి, సమగ్ర శిక్ష, సిద్దిపేట జిల్లా
మొబైల్: 7995087610